క్లుప్తంగా

ప్రతీ వస్తువు అద్భుతమే..



క్రాఫ్ట్‌మేళాను ప్రారంభిస్తున్న శ్రీరామ్, పక్కన డైరెక్టర్లు

ఖమ్మం సహకారనగర్: క్రాఫ్ట్‌మేళాలో ప్రదర్శించిన ప్రతీ వస్తువు అద్భుతంగా ఉందని జిల్లా ఉపాధి కల్పనాధికారి కె.శ్రీరామ్ పేర్కొన్నారు. నగరంలోని విన్‌ఫీల్డ్ హైస్కూల్‌లో శనివారం క్రాఫ్ట్‌మేళా ద్వారా వస్తువులు ప్రదర్శన, అమ్మకం నిర్వహించగా ఆయన ప్రారంభించి మాట్లాడారు. పాఠశాల డైరెక్టర్లు గద్దె పుల్లారావు, పోలవరపు శ్రీకాంత్, మన్నె కిషోర్‌కుమార్ మాట్లాడుతూ క్రాఫ్ట్‌మేళా ద్వారా అందిన నగదును అనాథ శరణాలయానికి విరాళంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ చావా మాధురి నారాయణరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఐగా బాధ్యతలు స్వీకరించిన వేణు

ఖమ్మంక్రైం: ఖమ్మంలోని మహిళా పోలీస్ స్టేషన్ సీఐగా జి.వేణు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడకు కొద్దిరోజుల క్రితమే బదిలీపై వచ్చిన వెంకటరత్నంను సికింద్రాబాద్ జీఆర్పీ సీఐగా బదిలీ చేయడంతో ఆయన స్థానంలో మడికొండ సీఐగా పనిచేస్తున్న వేణును నియమించారు. ఆయన బాధ్యతలు స్వీకరించగా ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

పట్టాలు అందజేత



పట్టాలు అందజేస్తున్న అధికారులు

ఖమ్మం అర్బన్: నగరంలోని 8వ డివిజన్ వైఎస్సార్ నగర్‌లోని 78 మంది పేదలకు డబుల్ బెడ్‌రూం సముదాయాలను కేటాయించి శనివారం పట్టాలు అందజేసినట్టు ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్.స్వామి, తహసీల్దార్ లకావత్ సైదులు అన్నారు.అసిస్టెంట్ కలెక్టర్ యువరాజ్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రమేష్, రవి పాల్గొన్నారు.

నేడు సర్వే ..

మండలంలోని ఖానాపురం హవేలి గ్రామ సర్వే నంబర్ 37లో వైఎస్సార్ కాలనీ సమీపంలోని ప్రభుత్వ స్థలాల్లో ఆదివారం సర్వే నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సిహెచ్.స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

అన్నదానం

ఖమ్మంగాంధీచౌక్: గో సేవా సమితి ఆధ్వర్యంలో బుర్రి చంద్రయ్య కుమార్తె వివాహం సందర్భంగా శనివారం నగరంలోని బైపాస్ రోడ్ లోని అమ్మ సేవా సదన్‌లో ఉంటున్న వృద్ధులకు, కరుణగిరిలోని జ్యోతి నివాస్ విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాతల పక్షాన గో సేవా సమితి ప్రతినిధులు తూములూరి లక్ష్మీనరసింహారావు, భద్రయ్య, సూర్యనారాయణ, సూరినేటి మల్లేశం, రామారావు, సాయికుమార్, నిర్వాహకులు సిస్టర్ సోఫియా, ఎస్‌కె.మౌలాలి పాల్గొన్నారు.

ధ్వజస్తంభం ఊరేగింపు

కామేపల్లి : ఊట్కూర్ గ్రామంలోని రామలింగేశ్వరస్వామి దేవాలయంలో త్వరలో ప్రతిష్ఠించనున్న ధ్వంజస్తంభాన్ని శనివారం ఊరేగించారు. ఊరేగింపు సందర్భంగా భక్తులు ధ్వంజస్తంభానికి ప్రత్యేక పూజలు చేశారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ప్రేమలు
వినోద	గామీ
సాయిరాం	తంత్ర, పరతులు వర్తిస్తాయి
ఆదిత్య	రజాకార్
శ్రీనివాస	భీమా
సుందర్	హనుమాన్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	3
వంకాయ	30		20
బెండకాయ	26	పాలకూర	3
పచ్చిమిర్చి	30		20
కాకర	36	చుక్కకూర	3
బీర	40		20
దొండ	16	తోటకూర	2
పొట్లకాయ	40		10
నాటు చిక్కుడు	100	గోంగూర	2
గోరుచిక్కుడు	46		10
క్యాబేజీ	30	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	35		20
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	50		30
క్యారెట్	30	పుదీన	1
క్యాప్సికం	56		20

-ఖమ్మం వ్యవసాయం

ఆరోగ్యం చల్లకుండ..!

నగరంలో విరివిగా మట్టి కుండల విక్రయాలు

ఎండలు మండిపోతుండడంతో ప్రజలు చల్లని నీళ్లు తాగేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఫ్రిడ్జ్‌ల్లో, వాటర్ కూలర్లలో నీటిని తాగడంతో అనేక సమస్యలు తలెత్తుతుండడంతో ఆరోగ్యం కోసం మట్టి కుండలకు మొగ్గు చూపుతున్నారు. ఇక ఫ్రిడ్జ్‌లు, వాటర్ కూలర్ కొనుగోలు చేయలేని పేదలు వీటిని కొనుగోలు చేస్తున్నారు. ఈ మేరకు నగరంలోని ప్రధాన వీధుల్లో వ్యాపారుల పలు రకాల కుండలను తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. వాటితో పాటు చిన్నచిన్న మట్టి సీసాలను తయారు చేసి విక్రయిస్తున్నారు. చవక, ఆరోగ్యానికి మేలని వీటిని కొనేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

– స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఖమ్మం



నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం వద్ద విక్రయానికి సిద్ధంగా మట్టి కుండలు



కుండ కొనుగోలు చేస్తున్న దృశ్యం



కూజా ఆకారంలో..



మట్టి సీసాలు



కుండలు..

కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు చెల్లించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: జిల్లాలో సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, మధిర, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం ఆసుపత్రుల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను వెంటనే ఇవ్వాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య డిమాండ్ చేశారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్ బి.వెంకటేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆస్పత్రులను శుభ్రంగా ఉంచుతూ, ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న కార్మికులకు వేతనాలు లేక పస్తులు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పక్షాన నిలవాల్సిన ప్రభుత్వం కాంట్రాక్టర్లకు వంతపాడడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. వెంటనే కార్మికుల వేతనాలు చెల్లించి, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షులు కే.శ్రీనివాస్, నాయకులు పి.రామదాసు, ఏ.శరత్, రమేష్, పాపారావు, కుమారి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వీడ్కోలు సమావేశం



నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఖమ్మంసహకారనగర్: ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఫిజిక్స్ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ జకిరుల్లా మాట్లాడుతూ... విద్యార్థులు భౌతిక శాస్త్ర మూల సూత్రాలను అధ్యయనం చేసి భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో భౌతికశాస్త్ర అధ్యాపకులు టి.జీవన్ కుమార్, టి.ప్రభాకర్, యంయం లక్ష్మి, వై.రవీందర్ రెడ్డి, ఎస్.శ్రీనివాసరావు, అనురాధ, ప్రోగ్రాం ఆర్గనైజర్లు కె.మహేష్, ఎం.శివకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

సంకల్ప బలమే విజయానికి మూలం

ఖమ్మం సహకారనగర్: సమస్త విజయాలకు మూల కేంద్రం సంకల్పం బలంగా ఉండడమేనని కవి, రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ తెలిపారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి అధ్యక్షతన శనివారం పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడారు. విజేతల ప్రస్థానమంతా ఒక అడుగుతోనే మొదలవుతుందని, మనస్సును నియంత్రించుకుంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. అనంతరం డాక్టర్ యలమంచిలి రాధాకృష్ణ మూర్తి స్మారకార్థం సుబ్బారావు కుటుంబీకులు విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు సోందు, సత్యనారాయణ, కిషోర్, శ్రీనివాసాచారి, రవి, నాగసులోచన పాల్గొన్నారు.

మూడు ఎంపీ సీట్లు కేటాయించాలి

ఖమ్మం మామిళ్లగూడెం: మాదిగలకు మూడు ఎంపీ సీట్లు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు, జిల్లా ఇన్‌చార్జ్ లంకా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం అంబేడ్కర్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. జనాభా దమాషా ప్రకారం రాజ్యసభ సీట్లు మాదిగలకు కేటాయించాలని కోరారు. ఖమ్మంలో ఏప్రిల్ 8న అంబేడ్కర్ భవన్‌లో జరిగే మాదిగ, మాదిగ ఉపకులాల జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సింహ, నాగమణి, ఉపేందర్, మాతంగి శ్రీను పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు భారతరత్న ప్రకటించాలి



నివాళులర్పిస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: అమరజీవి పొట్టి శ్రీరాములుకు భారత రత్న అవార్డు ఇవ్వాలని ఆర్య వైశ్య సంఘం డిమాండ్ చేసింది. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఖమ్మం త్రీటౌన్ పీఎస్ఆర్ రోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి శనివారం పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవకి వాసుదేవరావు, రాధాకృష్ణమూర్తి, సత్యనారాయణ, శ్రీనివాస్, వరప్రసాద్, మృత్యుంజయరావు, నరసింహరావు, జగన్నాథం, రమేష్, హనుమంతరావు, కృష్ణమూర్తి, రామకృష్ణ, రవీందర్, వేణుగోపాల్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటుపై అవగాహన



మాట్లాడుతున్న తహసీల్దార్ రామకృష్ణ

తిరుమలాయపాలెం: నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్నేహ యువజన సంఘం మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పి.వి రామకృష్ణ మాట్లాడుతూ. యువత ఓటు హక్కుని వినియోగించుకుని మంచి ప్రజాస్వామ్యాన్ని ఎన్నుకోవాలన్నారు. బాల్య వివాహాల నివారణకు గ్రామాల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షుడు చింతమల పాపయ్య సభ్యులు తేజావత్ సాయికృష్ణ, స్నేహ యువజన సంఘం అధ్యక్షులు గుజ్జు నర్సయ్య భూక్యా బద్రు నాయక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంపై కేసు


నేలకొండపల్లి: ఈ నెల 13న కొత్తకొత్తూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై స్థానిక పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చెరువుమాధారం గ్రామానికి చెందిన పి.మదన్ కుమార్ బైక్‌పై నేలకొండపల్లి నుంచి చెరువు మాదారం వెళ్తుండగా అదే సమయంలో నాచేపల్లి క్రాస్ రోడ్డు నుంచి కారు అతి వేగంగా వచ్చి గుద్దడంతో మదన్‌కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ మేరకు బాధితుడు ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు.

విద్యార్థులకు వితరణ..

ఖమ్మంరూరల్: మండలంలోని సత్యనారాయణపురం కేజీబీవీ పాఠశాలలో పదోతరగతి విద్యార్థుకు మానవ హక్కుల పరిరక్షణ ప్రజాసమితి జిల్లా అధ్యక్షురాలు తోటకూరి అజమ్మ పరీక్ష ప్యాడ్‌లను, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి.ఐలయ్య, శ్రీవాణి, సువర్ణ, బి. మణి, మాలతి, రోహిణి, రమా తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని ఎన్ఎస్‌సీ క్యాంపులోని ప్రభుత్వ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులకు ఏపీజీవీబీ రీజనల్ కార్యాలయం ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం విజయ్ భాస్కర్ గౌడ్, సీనియర్ మేనేజర్ దేవేందర్, పాఠశాల ప్రధానాపోధాయయులు శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మండలంలోని జిల్లా పరిషత్ ఆరెగూడెం పాఠశాల పదో తరగతి విద్యార్థులకు గ్రామస్తుడు చిలకల భూషయ్య పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిల్, స్కేల్, కంపాస్ పెట్టెలు సామగ్రి అందించారు. మాజీ సర్పంచ్ దొనకొండ రామకృష్ణ, వడ్డె యుగంధర్, హనుమంతరావు, చంద్రయ్య, రామారావు, రమేష్, వెంకటనారాయణ, ప్రధానోపాధ్యాయులు చలపతిరావు, ఉపాధ్యాయులు సుంతరమోని నాగార్జున, గోవిందరావు పాల్గొన్నారు.



ఖమ్మంగాంధీచౌక్: పరీక్షా సామగ్రితో విద్యార్థులు, ఏపీజీవీబీ అధికారులు



నేలకొండపల్లి: ఆరెగూడెం పాఠశాలలో..


'కోడ్' కూయగానే..



ఫ్లెక్సీలను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

నేలకొండపల్లి: పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించటంతో కోడ్ అమలులోకి వచ్చింది. నేలకొండపల్లి పంచాయతీ కార్యదర్శి దేవేందర్ వెంటనే కోడ్‌ను అమలు పాటించారు. ప్రధాన సెంటర్‌లో ఉన్న వివిధ పార్టీల ఫ్లెక్సీలు, పోస్టర్లను, జెండాలు, తోరణాలను తొలగించారు. ఎన్నికల కోడ్ కూయగానే వెంటనే విధులోకి దిగారు. ఫ్లెక్సీలను పంచాయతీ ట్రాక్టర్ల ద్వారా పంచాయతీ కార్యాలయానికి చేర్చారు.

విగ్రహాలకు ముసుగులు



ముసుగు వేస్తున్న పంచాయతీ సిబ్బంది

కామేపల్లి: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యాన ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో మండలంలోని జాతీయ, రాష్ట్ర నాయకుల విగ్రహాలకు స్థానిక అధికారులు ముసుగులు వేశారు. స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించారు. గ్రామాల్లో ఎక్కడైనా ఫ్లెక్సీలు కనిపిస్తే వెంటనే తొలగించాలని ఎంపీడీఓ రవీందర్ తెలిపారు.

నిలిచిన గృహజ్యోతి దరఖాస్తుల ఆన్‌లైన్

ఖమ్మంమయూరిసెంటర్: ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో గృహజ్యోతి దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ శనివారం మధ్యాహ్నం నుంచి నిలిచిపోయింది. జీరో కరెంట్ బిల్లు రాని వారు దరఖాస్తులు తీసుకుని కేఎంసీ కార్యాలయంలోని కేంద్రానికి వచ్చారు. మధ్యాహ్నం 2 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుదారుల వివరాలను నమోదు చేసిన సిబ్బంది, ఎన్నికల కమిషన్ మీడియా సమావేశం ప్రారంభ సమయానికి ప్రక్రియను నిలిపివేశారు. దీంతో దరఖాస్తుదారులు కేంద్రంలోని కౌంటర్ల వద్దే కూర్చుని సిబ్బంది కోసం వేచి ఉన్నారు. దరఖాస్తుదారులు కేఎంసీలో వేచి ఉండడంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో సిబ్బంది వారి వద్ద నుండి దరఖాస్తులు తీసుకున్నారు. ఎన్నికల కోడ్ రావడంతో సైట్ నిలిచిపోయిందని, ఎన్నికలు ముగియగానే ఈ దరఖాస్తులన్నింటినీ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని వివరించడంతో కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించి వెనుదిరిగారు.



కేఎంసీలో వేచి ఉన్న దరఖాస్తుదారులు

తల్లిదండ్రుల పాత్ర కీలకం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వీరేంద్రనాథ్, పక్కన ట్రెయినీ ఐపీఎస్ మౌనిక, సర్వజ్ఞ యజమాన్యం

ఖమ్మం సహకారనగర్: పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దటంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. శనివారం నగరంలోని సర్వజ్ఞ పాఠశాల వార్షికోత్సవాన్ని మామిళ్లగూడెంలోని వీవీసీ ఫంక్షన్‌హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి తరం పిల్లల్లో విషయ సంగ్రహాకశక్తి ఎక్కువగా ఉందని, తల్లిదండ్రులతో పిల్లలతో ఎక్కువ సమయం కేటాయించాలన్నారు. అనంతరం ట్రెనీ ఐపీఎస్ మౌనిక మాట్లాడుతూ... తల్లిదండ్రులు పిల్లలను పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఆర్‌వి.నాగేంద్రకుమార్, డైరెక్టర్ నీలిమ, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్‌లో కూలర్లు ప్రారంభం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో రైతులు, కార్మికులు, వ్యాపారులు, మార్కెట్ ఉద్యోగుల కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు వాటర్ కూలర్లను శనివారం రాష్ట్ర మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి ప్రారంభించారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు కల్వకుంట్ల గోపాల్‌రావు, కుమ్మరికుంట్ల శ్రీనివాస రావు దాతృత్వంతో అందించిన రూ. 95 వేల విలువ చేసే కూలర్లను మార్కెట్‌లోని మిర్చి యార్డులో ఏర్పాటు చేశారు. వరంగల్ మార్కెటింగ్ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఈ మల్లేశం, డిప్యూటీ డైరెక్టర్ రాజు, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎంఏ అలీం, ఖమ్మం మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్నికృష్ణారావు, సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కృష్ణారెడ్డి, హన్మంతరావు, జనార్దన్, పాయల నాగేశ్వరరావు, గోవర్ధన్, విశ్వేశ్వరరావు, శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, పున్నయ్య, రవికుమార్ పాల్గొన్నారు.



కూలర్లను ప్రారంభిస్తున్న లక్ష్మీబాయి తదితరులు

ప్రేమ, క్రమశిక్షణతో పిల్లల్ని పెంచాలి



మాట్లాడుతున్న సీఎంఓ రాజశేఖర్

ఖమ్మంరూరల్: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రేమతో, క్రమశిక్షణతో పెంచాలని జిల్లా సీఎంఓ వై.రాజశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని జలగంనగర్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో సీఎంఓ మాట్లాడుతూ... విద్యార్థుల ప్రగతిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. పరీక్షల సమయంలో ఇంటి వద్ద తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్య పట్ల జాగ్రత్త వహించాలని సమయానికి వారికి అన్ని విధాలుగా సహకరించాలన్నారు. ఎంఈఓ శ్యామ్‌సన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సెస్సీ పరీక్షలకు ఆరు కేంద్రాలు.

రేపటి నుంచి ప్రారంభమయ్యే పదోతరగతి వార్షిక పరీక్షలకు మొత్తం ఆరు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ తెలిపారు. మొత్తం 1,009 మంది విద్యార్థులు పరీక్షలు రాయనునట్లు తెలిపారు.

పాఠశాల వార్షికోత్సవం

ఖమ్మం అర్బన్: నగరంలోని రోటరీనగర్ జెడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోతుకూరి మాట్లాడుతూ... విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. అనంతరం రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా బాధ్యులు అందించిన పరీక్ష ప్యాడ్లు, జామెట్రీ బాక్స్‌లు, పెన్నులను విద్యార్థులకు అందించారు. ఉపాధ్యాయులు పద్మ, నాగేంద్రబాబు, రామకృష్ణ, పద్మావతి, సుభాషిణి, నాగమణి, సునీల, పద్మావతి, సునీల, రమాదేవి, గాయత్రి పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే మైనార్టీల అభివృద్ధి



మాట్లాడుతున్న చోటేబాబా

ఖమ్మంవన్‌టౌన్: కాంగ్రెస్ హయాంలోనే మైనార్టీల అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ నాయకుడు చోటేబాబా అన్నారు. శనివారం మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు ముస్తఫా, ఖాదర్ బాబా, ముజాహిద్ ముస్సేన్, ఫరీద్ ఖాద్రి, అబ్దుల్ రహమాన్ సుజాలతో కలిసి మాట్లాడారు. రంజాన్ మాసం సందర్భంగా ఖమ్మం నియోజకవర్గంలో ఉన్న మసీదుల మరమ్మతులకు రూ.1 లక్ష చొప్పున మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎస్‌డీఎఫ్ ఫండ్ కింద కేటాయించడంపై కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో ఉన్న వక్ఫ్ భూములు ఆక్రమణకు గురయ్యాయని వాటిని తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌పై నిరసన

ఖమ్మంమయూరిసెంటర్: బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ నేతలు శనివారం ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. పార్టీ నాయకులు గుండాల కృష్ణ, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, నాయకులు డోకుపర్తి సుబ్బారావు, పద్మ, షకీనా తదితరులు పాల్గొన్నారు.


కామేపల్లి: ఎమ్మెల్సీ కవితపై అక్రమంగా కేసు పెట్టి అరెస్ట్‌ను నిరసిస్తూ బీఆర్ఎస్ పిలుపు మేరకు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ప్రధాని మోదీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఆంతోటి అచ్చయ్య, మూడ్ కృష్ణప్రసాద్ నాయక్, అజ్మీరా రాందాస్‌నాయక్, భట్టు శంకర్, జర్పులా భగవాన్, ముత్యం రామకృష్ణ, పుచ్చకాయల ఉదయ్, మేదర శ్రీనివాస్, కన్నమాల రాంబాబు, భూక్యా హేమ్లా, మంచాల వెంకన్న, చిప్పలపల్లి పుల్లయ్య, అజ్మీరా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. పార్టీ మండలాధ్యక్షులు బాషబోయిన వీరన్న, ఆర్మీ రవి, కొప్పుల శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, శ్రీకాంత్, సైదులు తదితరులు పాల్గొన్నారు.


నేలకొండపల్లి: ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయటాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తొలుత పార్టీ కార్యాలయం నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం చేశారు.



ఖమ్మంమయూరిసెంటర్: ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కామేపల్లి: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



తిరుమలాయపాలెంలో..